జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
NIZAMABAD EDITION

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

నిజామాబాద్ | బుధవారం 19 ఆగస్టు 2026 | సంపుటి : 16 | సంచిక : 198 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558
శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి
Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## గతేడాదితో పోలిస్తే తగ్గిన నిజాంసాగర్ నీటి నిల్వ



**నిజాంసాగర్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి**

నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వ స్వల్పంగా పెరుగుతూ కొనసాగుతోంది.మంగళవారం ప్రాజెక్టు నీటిమట్టం 1400.84 అడుగులకు చేరగా, నీటి నిల్వ 12.284 టీఎంసీలుగా నమోదైంది.ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 1405.00 అడుగులు కాగా, మొత్తం నిల్వ సామర్థ్యం 17.802 టీఎంసీలు.గత 24 గంటల్లో ప్రాజెక్టులోకి సగటున 467 క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తున్నట్లు ప్రాజెక్టు ఏఈఈ సాకేత్ తెలిపారు.అయితే ఆవిరి కారణంగా సుమారు 200 క్యూసెక్కుల నీటి నష్టం నమోదైంది.గతేడాది ఇదే సమయానికి నిజాంసాగర్‌లో నీటిమట్టం 1403.28 అడుగులు, నీటి నిల్వ 15.364 టీఎంసీలుగా ఉండేది.ప్రస్తుతం గతేడాదితో పోలిస్తే నీటిమట్టం, నీటి నిల్వ తక్కువగా ఉందని తెలిపారు.అయినప్పటికీ ప్రాజెక్టులో 12 టీఎంసీలకు పైగా నీటి నిల్వ ఉండటంతో ఆయకట్టు రైతుల్లో ఆశలు కొనసాగుతున్నాయి.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యార్థుల క్రీడా ప్రభంజనం

### ప్రాంత స్థాయి ఆటల పోటీల్లో సత్తా చాటిన కామారెడ్డి విద్యార్థులు






## తులం బంగారంపై నిలదీయాలి

**బాన్సువాడ,**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తామన్న హామీపై బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని నిలదీయాలని రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ బీఆర్ఎస్ శ్రేణులు, మహిళలకు పిలుపునిచ్చారు. పోచారం శ్రీనివాసరెడ్డి ఇటీవల పలుచోట్ల మాట్లాడుతూ కేసీఆర్ అన్నం పెట్టిండని చెబుతున్నారని, కానీ ఇప్పుడు కేసీఆర్ ఆయనకు పెట్టేది సున్నమే అని పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ పార్టీ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో బాజిరెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, పార్టీ సిరిసిల్లా జిల్లా అధ్యక్షుడు తోట ఆగన్న, నియోజకవర్గంలోని వేలాది మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఫ్లకార్డులు పట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.




## 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)**

విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ ఏర్పాటు చేసేందుకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. అందులో భాగంగానే కామారెడ్డి నియోజకవర్గానికి రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ - మిగతా3లో

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ
జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్

### ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని

## గ్రామ పంచాయతీ అధికారులు?



**డోంగ్లి ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని లింబూర్ గ్రామం ఎస్సీ కాలనీలో మురికి కాలువలు శుభ్రం చేయక పోవడం వల్లన ప్రజలకు దోమల బెడద తో రోగాల బారిన పడుతున్న కనికరించడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్గంధం వెదజల్లి నప్పుడల్లా మీమే మురికి కాలువలను శుభ్రం చేసుకుంటున్నామని స్థానికులు తెలిపారు.దుర్గంధం తో ముక్కు మూసుకొని జీవనం సాగిస్తున్నామ ని వాపోతున్నారు. దోమల బెడద తో రోగాల బారిన పడుతున్న కనికరించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్గంధం వెదజల్లినప్పుడల్లా మీమే మురికి కాలువలను శుభ్రం చేసుకుంటున్నామని స్థానికులు తెలిపారు. మురికి కాలువ నీరు వెళ్ళేందుకు కనీసం కాలువ నిర్మాణం చేయకుండా అలాగే ఉంచడంతో పాటు 15 రోజుల నుండి మురికి కాలువలను శుభ్రం చేయకపోవడం తో మురికి నీరు నిల్వ ఉండటం వల్ల దుర్గంధం వెదజల్లుతూ, దోమల కు ఆవాసంగా ఉన్నదని తెలిపారు. కనీసం ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురికి కాలువలను శుభ్రం చేసి,మురికి కాలువ నిర్మాణం చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# బోధన్ తహసీల్దార్ విట్టల్ సీఐ వెంకటనారాయణలకు ఘన సన్మానం...

**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 18..** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న బోధన్ తహసీల్దార్ పి.విఠల్, బోధన్ పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెంకట్ నారాయణలను ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. వారికి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్మా అధ్యక్షులు కొడాలి కిషోర్ మాట్లాడుతూ.. కింది స్థాయి నుంచి అధికారి స్థాయికి ఎదిగి, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ తమ వృత్తి ధర్మాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న అధికారులు బోధన్‌లో ఉండటం గర్వకారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగుల అవార్డులు అందుకోవడం సంతోషకరమన్నారు. బోధన్ నియోజకవర్గ అభివృద్ధిలో తహసీల్దార్, సీఐ ల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. అనంతరం తహసీల్దార్ పి.విఠల్ మాట్లాడుతూ.. గత ఏడాది అధిక వర్షాల కారణంగా హంగర్గ గ్రామం ముంపునకు గురైన సమయంలో అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య వారధిగా పనిచేసిన సందర్భాలను గుర్తుచేశారు. బోధన్ పట్టణ సీఐగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వెంకట్ నారాయణ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల భద్రత, అవగాహన కోసం అనేక కార్యక్రమాలు



నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. షీ టీమ్స్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు, యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా యాంటీ డ్రగ్స్ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు భద్రత, క్రమశిక్షణ, చట్టాలపై అవగాహన కల్పించడంలో వెంకట్ నారాయణ పాత్ర కీలకమని అన్నారు.

## ఫైర్ సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన



**బాల్కొండ,(ప్రజా జ్యోతి)ఆగస్టు18** బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఫైర్ సేఫ్టీ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనుకోకుండా జరిగే అగ్ని ప్రమాదాల నుచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాల్కొండ మండల ఫైర్ సెఫ్టీ అధికారి బి. శేఖర్ సూచించారు. బాల్కొండ మండల కేంద్రంలో నీ అగ్ని మాపక కార్యాలయం వద్ద మంగళవారం బాల్కొండ లోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఫైర్ సెఫ్టీ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అగ్ని ప్రమాధలపై చేపట్టే వివరాలను వారు వివరించారు.పెద్ద మొత్తంలో అగ్ని ప్రమాధలు సంభవిస్తే వెంటనే 112,101 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు విఘ్నేశ్వర్, ఆకుల లక్ష్మణ్, ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్ ఉపాధ్యబృందం పాల్గొనారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోలీసులకు వైద్య పరీక్షలు




**బాల్కొండ,(ప్రజా జ్యోతి) ఆగస్టు 18** బాల్కొండ పోలీస్ స్టేషన్ లో బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోలీసులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.కిసాన్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్య సిబ్బంది వీరయ్య గౌడ్, రమేష్ బాల్కొండ, ముప్కాల్ పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీసులకు బిపి, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి చాకు లింగం, అధ్యక్షుడు యాదగిరి గౌడ్, హెడ్ కానిస్టేబుళ్లు శేఖర్, విట్టల్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు.



**కోటగిరి ఆగస్టు 18, ప్రజాజ్యోతి :** రుద్రూర్ మండల కేంద్రంలో గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి గౌడ కులస్తులు పూలమాలలు వేసి ఘన నివాళులార్పించడం జరిగింది. ఈ సందర్భంగా విజి గౌడ్ హాజరై మాట్లాడుతూ.. సామాన్యుల బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయుడని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ గోల్కొండలోని జమీందారుల పెత్తందారులు వాళ్లందర్నీ తరిమికొట్టి విరోచిత పోరాటం చేసి గోల్కొండ కోటపై జెండాను ఎగరవేయడం జరిగిందిని తెలిపారు. ఈరోజు హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై గౌడ కులస్తుల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాస్య విగ్రహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరిస్తుంన్నందున హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందూరి సునీత చంద్రశేఖర్, ఉప సర్పంచ్ నిస్సార్, గౌడ సంఘం అధ్యక్షులు గుండూరి విఠల్ గౌడ్, గౌడ కులస్తులు సుదర్శన్ గౌడ్, గుండూరి ప్రశాంత్ గౌడ్, రాజు గౌడ్, గుండూరి శ్రీకాంత్ గౌడ్, సుధాకర్ గౌడ్, శ్రీను గౌడ్, రామ గౌడ్, నారా గౌడ్, పత్తి రాము, బీఆర్ ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ గాండ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## మంగళ్పహాడ్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు.




**ఎడపల్లి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** ఎడపల్లి మండలంలోని మంగళ్పహాడ్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సామాజిక వర్గం అభ్యున్నతికి సర్వాయి పాపన్న చేసిన కృషి, ధైర్యసాహసాలను స్మరించుకున్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంగళ్పహాడ్ గౌడ సంఘం అధ్యక్షుడు అనగోని అరుణ్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు విట్ల సాయి కిరణ్ గౌడ్, క్యాషియర్ దుద్దెడ సాయికృష్ణ గౌడ్, కార్యదర్శి చెపుర్ రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించిన గౌడ సంఘం సభ్యులను గ్రామస్థులు అభినందించారు.

## బర్దిపూర్ గ్రామపంచాయతీ పరిధిలో చెట్ల నరికివేతపై బోధన్ ఆర్డీవోకు ఫిర్యాదు



**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 18...** బోధన్ మండలం బర్దిపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలకు నిడనిచ్చే చెట్లను ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా గ్రామపంచాయతీలో ఉన్న వృక్షలను నరికి వేశారు గ్రామస్తులు ఇట్టి విషయంపై బోధన్ ఆర్డీవో కు ఫిర్యాదు చేయడం జరిగింది. విద్యుత్ తీగల సమస్య ఉంటే చెట్ల కొమ్మలను మాత్రమే తొలగించాలి అని ఏకంగా చెట్లని పూర్తిగా నరికి వేశారు అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బోధన్ ఆర్డీవో విజ య కుమారి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం కొత్త మొక్కలను నాటాలని గ్రామస్తులు కోరారు

## హైదరాబాద్ కార్యక్రమానికి ముప్కాల్ మండలం నుండి బయల్దేరిన గౌడ సంఘం.



**ముప్కాల్, (ప్రజాజోతి), ఆగస్టు 18** హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడానికి ముప్కాల్ మండలం నుండి గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో బయల్దేరి వెళ్లారు.గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో వాహనాల్లో తరలి వెళ్లారు. తెలంగాణ స్వేచ్ఛా పోరాట యోధుడు, కులగౌరవానికి ప్రతీక అయిన పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చూడడం తమ అదృష్టమని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూల నుండి గౌడ సోదరులు పాల్గొంటున్నారని, ముప్కాల్ నుండి కూడా 100 మందికి పైగా వెళ్తున్నామని గౌడ సంఘం నాయకులు తెలిపారు.

## డోంగ్లి సింగిల్ విండోను సందర్శించిన డిసిఓ రామ్మోహన్



**డోంగ్లి ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డి సి ఓ రామ్మోహన్ మంగళవారం డోంగ్లి సింగల్ విండో ను సందర్శించారు.సింగిల్ విండో పరిధిలో కొనసాగుతున్న ఎరువుల స్టాక్ రిజిస్టర్ నుపరిశీలించారు.ఈ పాస్ మిషన్ గురించి,ఫర్టి లైజర్ మందుల అమ్మకాల గురించిపరిశీలిస్తూ ఈ పాస్ గురించి అవగాహన కల్పించారు.వ్యవసాయ రైతులకు ఈ పాస్ గురించి తెలియజేయాలని సూచించారు.ఆన్లైన్ అమ్మకాలపై ఆరా తీశారు.కార్యదర్శి బాబురావు,సింగిల్ విండో సిబ్బంది పనితీరుపై డి సి ఓ అభినందించారు.ఆయన సందర్శన ఈ కార్యక్రమంలో డోంగ్లి సింగిల్ విండో కార్యదర్శి బాబురావు సింగిల్ విండో సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన వేడుకలు





**బాల్కొండ,(ప్రజా జ్యోతి)ఆగస్టు18** బాల్కొండ మండల కేంద్రంలోని సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు లింగగౌడ్ మాట్లాడుతూ ఆయన పట్టిన కత్తి రాజ్యం కోసం కాదు ప్రజల హక్కుల కోసమని చరిత్రను మార్చేది అధికారం కాదు దయంగా నిలిచిన ప్రజల సంకల్పమని హక్కులు అడుగుతే ఇవ్వరు పోరాడు సాధించాలని చెప్పినా వీరుడని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సభ్యులు లింగాగౌడ్, శ్రీనివాస్ గౌడ్ వెంకటేష్ గౌడ్,మల్లేష్ గౌడ్, వెంకట్ గౌడ్,కమల్ గౌడ్,రాజు గౌడ్, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు మరొక సదవకాశం సెప్టెంబర్ 16వరకు గడువు...

**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 18..** బోధన్ పట్టణంలోని కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ ప్రక్రియ పూర్తి అయిన నేపథ్యంలో ఓటర్లకు మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తహసీల్దార్ విఠల్ పేర్కొన్నారు. సర్ లో నమోదు చేసుకున్న పేర్ల లో తప్పు ఉన్న పేర్లు నమోదు కాకపోయినా 6,7,8ఫారం ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సంబంధిత బిఎల్ఓ లను సంప్రదించి అవసరమైన ఫారాలను అందజేయాలని ఆయన సూచించారు.



# పేదింటి ఆడపడుచుల ఉసురు తినకుండా చూసుకో ముఖ్యమంత్రి

**కళ్యాణలక్ష్మి సహా పేదల కేసీఆర్ సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి**
**ఎన్నికల హామీ మేరకు కళ్యాణలక్ష్మి లక్ష రూపాయల చెక్ తో పాటు లబ్ధిదారులకు తులం బంగారం తక్షణమే ఇవ్వాలి**
**ఇందల్వాయి మండలంలోని సుమారు 3000 మంది ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వము తులం బంగారం బకాయి**
**కేసీఆర్ హయాంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డలకు ?13 వేల కోట్ల ఆర్థిక సహాయం మహిళలకు 2,500, ?500కే గ్యాస్, ఆసరా పెన్షన్ ?4,000 హామీలను అమలు చేయాలిలి**
**కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లు, కంటి వెలుగు వంటి పథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేసింది.**
**కళ్యాణలక్ష్మిపై కోర్టులో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా ప్రకటించాలి**
**ఈ ప్రభుత్వం పాలనలో పూర్తిగా వైఫల్యం చెందింది. అందుకు మీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వాఖ్యలు నిదర్శనం**
**పేదల సంక్షేమంపై ప్రభుత్వం వెనక్కి తగ్గితే ప్రజా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం**

**ఇందల్వాయి ,ప్రజా జ్యోతి ఆగస్టు 18** ఇందల్వాయి మండల కేంద్రంలోని మండల అధ్యక్షులు సిలువరిదాస్ రాష్ట్ర నాయకులు పాశం కుమార్ లోలం మాజీ ఎంపీటీసీ సుధీర్ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేద మహిళలు, రైతులు, వృద్ధుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను కూడా నిర్వీర్యం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వము కళ్యాణ లక్ష్మి పథకం రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను నిరసిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం ప్రజల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మహిళలతో కలిసి ఎమ్మార్వో కు ఎంపీడీవో కు అందజేశారు. పేదింటి ఆడబిడ్డల వివాహ భారం తగ్గించేందుకు కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తెలంగాణలో లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచాయని మండల నాయకులు అన్నారు ఈ పథకాలు గత పదేళ్లుగా విజయవంతంగా అమలవుతున్నప్పటికీ, ప్రస్తుతం ప్రభుత్వం వారి అనుకూలమైన వ్యక్తి తో కోర్టులో కేసు వేయించి ఈ పథకాన్ని రద్దు చేయాలన్న కుట్రలు చేస్తుంది.కోర్టు కేసుల పేరుతో కాలయాపన చేయకుండా "ఈ పథకాలను కొనసాగిస్తామని ప్రభుత్వం కోర్టులో స్పష్టమైన అఫిడవిట్ ఎందుకు దాఖలు చేయడం లేదు?" అని ఆయన రాష్ట్ర నాయకులు అన్నారు వచ్చే విచారణలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించి, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగిస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

కళ్యాణలక్ష్మి పథకం తొలుత ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ?50,000 సహాయంతో ప్రారంభమై, అనంతరం బీసీలతో పాటు అన్ని వర్గాల పేదలకు విస్తరించిందని మండల నాయకులు గుర్తుచేశారు. ఆర్థిక సహాయాన్ని దశలవారీగా పెంచుతూ చివరకు ?1,00,116కు చేర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల వివాహాలకు దాదాపు ?13 వేల కోట్ల ఆర్థిక సహాయం అందించిన కేసీఆర్ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డలకు మేనమామలా అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కళ్యాణలక్ష్మి ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని పూర్తిగా విస్మరించిందని మండల నాయకులు విమర్శించారు. కళ్యాణలక్ష్మి చెక్కులు అందుకున్న ప్రతి అర్హురాలికి ఎన్నికల హామీ మేరకు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న సుమారు 500 మంది,ఈ ప్రభుత్వం వచ్చాక వివాహాలు చేసుకుని అర్హత పొందిన మరో 3500 మందితో కలిపి దాదాపు 3000 మంది ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ఒక్కొక్కరికి తులం చొప్పున సుమారు 50 కిలోల బంగారం అవుతుందని, ప్రస్తుత అంచనా విలువ ప్రకారం ఇది సుమారు ?75 కోట్ల మేరకు ఉంటుందని




పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మహిళలకు నెలకు ?2,500, రూ.500కే గ్యాస్ సిలిండర్, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, రైతులకు ఎకరానికి ?15,000 రైతు భరోసా, రూ.2 లక్షల వరకు రుణమాఫీ వంటి అనేక హామీలు ఇచ్చారని మండల నాయకులు గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. "హామీలు ఇచ్చి ఓట్లు తీసుకోవడం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మరిచిపోవడం ప్రజలను మోసం చేయడమే" అని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఆసరా పెన్షన్లను ?200 నుంచి దశలవారీగా పెంచి ?2,000 వరకు అందించామని మండల నాయకులుతెలిపారు. బీడీ కార్మికులకు కూడా ప్రత్యేకంగా పెన్షన్ అందించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్‌ను ?4,000 చేస్తామని హామీ ఇచ్చినా, దాని అమలుపై స్పష్టత లేదన్నారు.కొత్తగా అర్హత పొందిన వృద్ధులు, బీడీ కార్మికులు తదితరులకు పెన్షన్లు మంజూరు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. గర్భిణులు, బాలింతలు,శిశువుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేసీఆర్ ప్రభుత్వం కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లు వంటి కార్యక్రమాలను అమలు చేసిందని మండల నాయకులు తెలిపారు. అలాగే ప్రజలకు విస్తృతంగా ఉపయోగపడిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కూడా ప్రస్తావిస్తూ, ఇలాంటి పథకాలను ప్రభుత్వం ఆపివేసిందని, వీటి పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిగా చేస్తామని హామీ ఇచ్చి, అనేక మంది రైతులకు ఇంకా పూర్తి ప్రయోజనం అందలేదని,ఎకరానికి ?15,000 రైతు భరోసా హామీని అమలు చేయాలని, రైతులకు సకాలంలో ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ధాన్యం కొనుగోళ్లలో నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం, అలాగే సన్న వడ్లు అందులో ప్రభుత్వం సూచించిన సన్న రకాలు మాత్రమే పడించలన్న ప్రభుత్వ నిర్ణయం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. దీనివల్ల 500 బోనస్ ఇచ్చే పథకాన్ని ఎగొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుంది.

ఎరువుల పంపిణీలో యాప్ విధానం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, యూరియా కోసం రాష్ట్ర ప్రభుత్వం మండల యూనిట్ చేస్తే, బీజేపీ కేంద్ర ప్రభుత్వం జిల్లా యూనిట్ చేసిందని దీనివల్ల రైతు జిల్లాలో దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడటం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. వ్యవసాయ విద్యుత్‌పై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలి.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు నిరంతర విద్యుత్ అందించామని, ప్రస్తుతం వ్యవసాయానికి కూడా సక్రమంగా విద్యుత్ సరఫరా కావడం లేదని వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు.గ్రామాల్లో గృహ విద్యుత్ సరఫరాలోనూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం మొత్తం భూములు దోచుకుంటుంటే ఇక్కడ నియోజకవర్గం లో ప్రభుత్వ కార్యాలయాలను కాంగ్రెస్ కార్యకర్తలు పంచుకొని దోచుకుంటానున్నారు అని అన్నారు.ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి డబ్బులు దోచుకోవడం పై శ్రద్ధ పెట్టింది అని, కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది అనడానికి మీ కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వాఖ్యలు నిదర్శనం అని ఎమ్మెల్యే అన్నారు. తహశీల్దార్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో అధికార పార్టీకి చెందిన నాయకులు, పైరవీకారుల జోక్యం పెరిగిందని విమర్శించారు. నియోజకవర్గాల్లో ఇసుక, మొరం, గుట్టలు వంటి సహజ వనరుల దుర్వినియోగం జరుగుతోందని మండల నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవ చేసే కేంద్రాలుగా ఉండాలి తప్ప, రాజకీయ పైరవీలకు వేదికలుగా మారకూడదని స్పష్టం చేశారు. పేదల హక్కులు అడిగితే లాఠీచార్జీ చేయడం సరికాదు కళ్యాణలక్ష్మి, తులం బంగారం వంటి హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల కేసులు పెట్టారు అని మండల నాయకులు అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి. కోర్టులో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించి, పథకాల కొనసాగింపుపై అఫిడవిట్ దాఖలు చేయాలి. ఎన్నికల హామీ మేరకు కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం అందించాలి. సుమారు 3000 మంది అర్హులైన ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వాలి. మహిళలకు, రైతులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలనీ డిమాండ్ చేసారు.పేదలు, మహిళలు, రైతులు, వృద్ధుల సంక్షేమాన్ని కాపాడేందుకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని మండల నాయకులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా తన ఎన్నికల హామీలను అమలు చేసి, పేదల సంక్షేమ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మి సహా పేదల హక్కులను కాపాడే వరకు పోరాటం ఆగదని, ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలను సమీకరించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మండల నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

-మొదటిపేజీ తరువాయి
రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు కావడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ద్వారా జి.ఓ.ఆర్.టి. నం.145, తేదీ 04-08-2026 ద్వారా కామారెడ్డి జిల్లా, కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవన నిర్మాణానికి రూ.200 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ సమీకృత వసతి పాఠశాల ద్వారా విద్యార్థులకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన పాఠశాల విద్యతో పాటు ఉన్నత విద్యకు అవసరమైన విద్యా వాతావరణం, ఆధునిక తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా సదుపాయాలు, వసతి, భోజనం తదితర ఆధునిక మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరుగైన విద్య అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఆర్థిక పరిస్థితులు విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంలో భారీగా పెట్టుబడులు పెడుతోందని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కామారెడ్డి విద్యార్థులకు గొప్ప అవకాశంగా నిలుస్తుందని, భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్యను అందించి పోటీ ప్రపంచానికి వారిని సిద్ధం చేయడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాసంస్థల ఆధునీకరణ, మౌలిక వసతుల




కల్పన, డిజిటల్ విద్య, ప్రయోగశాలలు, ఆధునిక భవనాల నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. కామారెడ్డిని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో భాగంగా రూ.200 కోట్ల ప్రాజెక్టు మరో కీలక ముందడుగు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో విద్యారంగాన్ని మరింత బలోపేతం చేస్తామని, కామారెడ్డి నియోజకవర్గ విద్యార్థులకు అత్యుత్తమ విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గంలోనే ఈ విద్యాలయాన్ని నిర్మించడం జరుగుతుందని మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమా శ్రీనివాస్, డీసీసీ మాజీ అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసిన మునిసిపల్ చైర్మన్ పద్మశరత్ రెడ్డి



**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 18..** తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం విద్యార్థులకు వరంగా మారింది. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలో విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా 12 పుస్తకాల సమాహారాన్ని ఒక్కో విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నిక్కత్ కౌసర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న నోట్‌బుక్స్ పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తూము పద్మ శరత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దామోదర్ మాట్లాడుతూ,ల్.. కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పాషా, ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, ఎస్.కె. కలీమ్, మదుమాలంచ కళాశాల ప్రిన్సిపాల్ జాఫర్, కళాశాల అధ్యాపకులు, లైబ్రేరియన్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్ర సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా .



**కోటగిరి, ఆగస్టు 18, ప్రజాజ్యోతి:** కోటగిరి మండల కేంద్రంలో గీత పరిశ్రమ సహకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 376 వ జయంతి ఘనంగా మంగళవారం నిర్వహించడం జరిగింది. చిత్రపటానికి సొసైటీ సభ్యులు కోటగిరి మండల గౌడ కులస్తులు పూలమాలలు వేసి స్వీట్స్ లు పంచుకొని జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ గౌడ మండల ప్రధాన కార్యదర్శి ఏ గంగా ప్రసాద్ గౌడ్, మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కులస్తుల పుట్టినప్పటికీ సామాన్యుల మరియు బడుగు బలహీన వర్గాల కోసం పోరాడి తెలంగాణ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అలాగే తెలంగాణ గోల్కొండలోని జమీందారులు జాకిర్దారులు పెత్తందారులు వాళ్లందర్నీ తరిమికొట్టిన గొప్ప వీరుడు గోల్కొండ కోటపై జెండాను ఎగరవేయడం జరిగింది తెలిపారు ఈరోజు హైదరాబాద్ ట్యాంక్ బండి పై గౌడ కులస్తుల ముద్దుబిడ్డ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాస్య విగ్రహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరిస్తుంది కావున మండల గౌడ కులస్తులు కృతజ్ఞతలు అనంతరం కోటగిరి మండల గౌడ కులస్తులు కార్యక్రమానికి హైదరాబాదుకు తరలి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో కోటగిరి టిసిఎస్ అధ్యక్షులు డి శంకర్ గౌడ్, సెక్రటరీ ఎస్ సాయిబాబా గౌడ్, మాజీ అధ్యక్షులు టి భూమా గౌడ్ ,మాజీ అధ్యక్షులు ఏ విట్టల్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం మండల అధ్యక్షులు బి వెంక గౌడ్, శ్రీధర్ గౌడ్, రాజా గౌడ్, కల్లుగీత కార్మికులు సాయి కృష్ణ గౌడ్, నరేష్ గౌడ్, యాదగిరి గౌడ్. ఈ కార్యక్రమంలో కొరకులందరూ పాల్గొన్నారు.

## బోధన్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు.





**బోధన్, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** బహుజన చక్రవర్తి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ చరిత్రలో తొలి బహుజన సామ్రాజ్యాన్ని స్థాపించిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను బోధన్ పట్టణంలో గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గౌడ సంఘాల నాయకులు మాట్లాడుతూ మొఘల్ పాలనకు వ్యతిరేకంగా ధిక్కార స్వరాన్ని వినిపించి, గోల్కొండ కోటను జయించిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. శౌర్యానికి, ధైర్యానికి ప్రతీకగా నిలిచిన పాపన్న గౌడ్ ఆనాడే స్వరాజ్య పాలనకు పునాది వేశారని పేర్కొన్నారు. "మనల్ని మనమే పరిపాలించుకోవాలి" అనే స్ఫూర్తిని సమాజానికి అందించిన గొప్ప మహనీయుడని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తూ గౌడ కులస్తులందరూ ఏకతాటిపై నిలిచి ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో గౌడ సమాజం అభివృద్ధి సాధించేలా కృషి చేయాలని అన్నారు. బహుజన రాజ్యాధికార సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు శంకిని బాలా గౌడ్, బుర్కా శంకర్ గౌడ్, రవీందర్ గౌడ్, సిద్ధిరామ గౌడ్, ఏ. బాలా గౌడ్, రమేష్ గౌడ్, రాజుపల్లి నరేందర్ గౌడ్, కదిగం సాయి గౌడ్, మస్నా గౌడ్, దొమ్మాట లింగాగౌడ్, ప్రవీణ్ గౌడ్, జీవన్ గౌడ్, ప్రసాద్ గౌడ్, జనగాం మహేందర్ గౌడ్, హరీష్ గౌడ్, రాంపూర్ అంజాగౌడ్, కల్లుర్గ శంకర్ గౌడ్, అంబదాస్ గౌడ్, చెక్కి క్యాంప్ జైశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 5వ వార్డులో జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ



**ఎల్లారెడ్డి, ఆగస్టు -18(ప్రజా జ్యోతి )** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మదన్ మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ సోమవారం ఎల్లారెడ్డిలో మెగా జాబ్ మేళా నిర్వహించనునట్లు 5వ వార్డు కౌన్సిలర్ చంద్రయ్య అన్నారు.మంగళవారం జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాలో 70కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని,,5,000కు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా తన సొంత ఖర్చులతో జాబ్ మేళాలను నిర్వహిస్తూ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తున్నామని చెప్పారు. తొలిసారిగా కామారెడ్డిలో టాటా జాబ్ మేళా నిర్వహించినప్పుడు యువత నుంచి విశేష స్పందన వచ్చిందని గుర్తు చేశారు. ఇందులో భాగంగా ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డు గండిమాసానిపేట్ లో నిరుద్యోగులకు పోస్టల్ బ్యాలె...

## కాలభైరవ స్వామికి సింధూర పూజలు



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం ఈసన్నపల్లి- రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న దక్షిణ కాశీగా పిలవబడుతున్న కాలభైరవ ఆలయం లో స్వామివారికి ఘనంగా సింధూర పూజలు నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ని దర్శించుకున్నారు. భక్తులకు తదుపరి మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు రామచంద్రం గుప్త, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సహాయకులు నాగరాజు, భరత్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతల శంకర్, అభివృద్ధి కమిటీ సభ్యులు గంగారాం,స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతుబీమా పథకాలు కొనసాగించాలి

బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో



**బీర్కూర్, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతుబీమా పథకాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బాన్సువాడలో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు, బాన్సువాడ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సూచనలతో ఈ కార్యక్రమం చేపట్టారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్న ఈ సంక్షేమ పథకాలను కొనసాగించాలని నాయకులు డిమాండ్ చేశారు. అర్హులైనప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పథకాలను నిలిపివేస్తారనే ప్రచారంతో ప్రజల్లో ఆందోళన నెలకొందని, ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇవ్వాలని అన్నారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా అర్హులైన లబ్ధిదారులందరికీ పథకాల ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో దామరాంచ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమ పథకాలపై బిచ్కుందలో అవగాహన సదస్సు!



**బిచ్కుంద ఆగస్టు 18( ప్రజాజ్యోతి )** సమాఖ్య కార్యాలయంలో దివ్యాంగులకు సంక్షేమ పథకాలు, సదరం సర్టిఫికెట్లు, ఖణ×ణ కార్డులపై సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ జూమ్ ద్వారా అవగాహన కల్పించారు. బిచ్కుంద మండల సమాఖ్య కార్యాలయంలో దివ్యాంగుల సంఘాల ప్రతినిధులకు దివ్యాంగుల సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెర్ప్ జజూూ దివ్య దేవరాజన్ జూమ్ మీటింగ్ ద్వారా దివ్యాంగులకు అందుతున్న పెన్షన్లు, సదరం సర్టిఫికెట్లు, ఖణ×ణ కార్డుల ప్రాధాన్యత, అలాగే కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే విధానంపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగంచేసుకోవాలని, అవసరమైనధ్రువపత్రాలను సమర్పించి పెన్షన్‌తో పాటుఇతరప్రయోజనాలను పొందాలనిసూచించారు.కార్యక్రమంలో బిచ్కుంద మండలంలోని దివ్యాంగుల సంఘాల ప్రతినిధులతో పాటు ఏపీఎం,సీసీలు పాల్గొన్నారు.

## వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు.. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలి!



**నిజాంసాగర్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి** నిజాంసాగర్ పిహెచ్సి పరిధిలో మంగళవారం జిల్లా వైద్యాధికారి డా. వెంకట్ ఆధ్వర్యంలో నిజాంసాగర్, పిట్లం, మహమ్మద్‌నగర్ మండలాలకు చెందిన ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంఎస్, ఆరోగ్య సిబ్బంది, పర్యవేక్షకులతో గోర్గల్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని అధికారులు సమీక్షించారు.ప్రతి ఆశా కార్యకర్త, ఏఎన్ఎంతో కార్యక్రమాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా గర్భిణీల నమోదు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, ఎన్సిడి స్క్రీనింగ్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సమగ్రంగా చర్చించారు.క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, కార్యక్రమాల అమలులో ఉన్న లోటుపాట్లను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి ఆరోగ్య కార్యక్రమం లక్ష్యాలను సకాలంలో సాధించేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డా. వెంకట్ సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గర్భిణీలను గుర్తించి నమోదు చేయడం, వారికి నిరంతర ఆరోగ్య పర్యవేక్షణ అందించడం, టీకాల కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయడంతో పాటు ఎన్ సి డి స్క్రీనింగ్‌ను విస్తృతంగా చేపట్టాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేలా గర్భిణీలు, వారి కుటుంబాలకు అవగాహన కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వైద్య సేవలు అందేలా సమన్వయం చేసుకోవాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు.సమావేశంలో డా. రోహిత్ కుమార్, ఇన్‌చార్జ్ మెడికల్ ఆఫీసర్ డా. షోయల్, హెచ్ఇఓలు వెంకటమారాయణ, మధుసూధన్, భూమయ్య, సంబంధిత హెల్త్ సూపర్‌వైజర్లు, జిల్లా వైద్యారోగ్య సిబ్బంది సిద్దు, గౌస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధారిలో యూరియా కోసం రాస్తారోకో



**గాంధారి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి )** యాప్‌లో యూరియా బుక్ చేసుకున్నా బస్తాలు అందకపోవడంతో రైతులు ఆందోళనకు దిగారు. మంగళవారం గాంధారి మండల కేంద్రంలో సుమారు 50 మంది రైతులు కామారెడ్డి--బాన్సువాడ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.గాంధారి పీఏసీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఫర్టిలైజర్ విక్రయ యాప్‌లో 1,300 యూరియా బస్తాలను అందుబాటులో ఉంచారు. దీంతో పలువురు రైతులు యాప్ ద్వారా బస్తాలను బుక్ చేసుకున్నారు. యూరియా తీసుకునేందుకు సింగిల్ విండో కార్యాలయానికి చేరుకున్న రైతుల్లో కొందరికి మాత్రమే బస్తాలు అందడంతో మిగిలిన వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించారు.విషయం తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారి రాజలింగం అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు. యాప్‌లో సాంకేతిక లోపం కారణంగా అందుబాటులో ఉన్న బస్తాల కంటే అదనంగా బుకింగ్‌లు నమోదయ్యాయని తెలిపారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోలీసుల జోక్యంతో రైతులు ఆందోళన విరమించారు.

## ఫామ్‌పాండ్‌కు మార్కౌట్.. శానిటరీ కాంప్లెక్స్ పరిశీలన



**గాంధారి, ఆగస్టు 18(ప్రజాజ్యోతి )** గాంధారి మండలంలోని సోమ్లు నాయక్ తండాలో మంగళవారం ఫామ్‌పాండ్ నిర్మాణానికి మండల ప్రత్యేక అధికారి, డీఆర్‌డీఓ దామోదర్‌రెడ్డి మార్కౌట్ ఇచ్చారు. అనంతరం గాంధారి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, సర్పంచ్ మమ్మాయి రేణుక--సంజీవ్, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మేందుకు వెళ్తూ దొరికిపోయారు




**డోంగ్లి ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా మద్నూర్, డోంగ్లి మండలాల్లో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను మద్నూర్ వి1 మోహన్ రెడ్డి తన సిబ్బందితో కలిసి పట్టుకొని రిమాండ్కు తరలించారు. దేగ్లూర్కు చెందిన జాదవ్ అజయ్, షేక్ అయాన్లు జల్సాల కోసం డోంగ్లి, హాండేకలూర్ గ్రామాల్లో రెండు బైకులు చోరీ చేశారు. వాటిని విక్రయించేందుకు పిట్లం వైపు వెళ్తుండగా మద్నూర్ శివారులో పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

## జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** కుష్ఠు వ్యాధి నిర్మూలన కోసం రాష్ట్ర బృందం చేపట్టిన పర్యటనలో భాగంగా మంగళవారం, 18-08-2026న కామారెడ్డి జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన బృందం జిల్లాకు విచ్చేసి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి ఆధ్వర్యంలో కుష్ఠు వ్యాధి నిర్మూలనపై వైద్య సిబ్బందికి, సమాజంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బృందం అధికారులు పిహెచ్సి బిక్కనూరు, పిహెచ్సి సదాశివనగర్, యుపిఎస్సి రాజీవ్ నగర్తో పాటు డీఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో లెప్రసీ నోడల్ పర్సన్లు మరియు వైద్య సిబ్బందికి కుష్ఠు వ్యాధి నివారణ, ముందస్తు గుర్తింపు, చికిత్స తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. జిల్లాలోని ప్రతి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు తదితరులు కుష్ఠు వ్యాధి నిర్మూలన కోసం సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర బృందం అధికారులు సూచించారు. కుష్ఠు వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని, వ్యాధిని తొలిదశలో గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని తెలిపారు. అలాగే జిల్లాలో కుష్ఠు వ్యాధిపై నిర్వహిస్తున్న సర్వేలు, అవగాహన కార్యక్రమాలను పరిశీలించారు. సంబంధిత రికార్డులు, నివేదికలను పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. జిల్లాను కుష్ఠు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు డాక్టర్ రాజు,డీపీఎంవోలు ,కల్పించారు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సురేందర్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి. ప్రదీప్ కుమార్, డీపీఎం జీవన్ తదితరులతో పాటు జిల్లాలోని పీహెచ్‌సీ లెప్రసీ నోడల్ పర్సన్లు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి



**ఎల్లారెడ్డి, ఆగస్టు 18(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని స్నేహ బ్యాంకెట్ హాల్‌లో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ, పాపన్న గౌడ్ కేవలం గౌడ కులానికి మాత్రమే పరిమితమైన నాయకుడు కాదని, అణగారిన బహుజన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహావీరుడని కొనియాడారు. సాధారణ గీత కార్మిక కుటుంబంలో జన్మించిన పాపన్న గౌడ్ 12 మంది స్నేహితులతో తన పోరాటాన్ని ప్రారంభించి, క్రమంగా 12 వేల మంది సైన్యాన్ని నిర్మించారని వివరించారు.అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన పాపన్న గౌడ్ తన పరాక్రమంతో గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని పాలించిన చరిత్ర కలిగిన వీరుడని గుర్తు చేశారు. నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉషా గౌడ్, బాలకిషన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్యామ్ గౌడ్, సిద్ధి రామ గౌడ్, సాయ గౌడ్, రఘువీర్ గౌడ్, బాబా గౌడ్, కాషా గౌడ్, సిద్ధ గౌడ్, చుక్క నరేంద్ర గౌడ్, రామ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లబన యువత సత్తా చాటారు.. డీఎస్పీలుగా సందేశ్, భాగ్యశ్రీ



**గాంధారి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి )** లబన సమాజానికి చెందిన యువత విద్య, ఉద్యోగ రంగాల్లో సత్తా చాటుతున్నారు. తాజాగా సందేశ్ నాయక్ బొక్యన్ డీఎస్పీగా ఉద్యోగం సాధించడంతో లబన సమాజ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర లబన సమాజ్ అధ్యక్షుడు తాన్‌సింగ్ నాయక్ ముంబైలో సందేశ్ నాయక్‌ను ఘనంగా సన్మానించి అభినందించారు.అదేవిధంగా లబన సమాజం నుంచి తొలి మహిళా డీఎస్పీగా ఉద్యోగం సాధించి ప్రస్తుతం ముంబైలో శిక్షణ పొందుతున్న భాగీబాయి(భాగ్యశ్రీ )కూడా అభినందించారు. అనంతరం సందేశ్ నాయక్ నివాసంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో లబన సమాజ్ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాన్‌సింగ్ నాయక్ మాట్లాడుతూ.. సందేశ్ నాయక్, భాగీబాయిలను లబన సమాజ యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పట్టుదలతో చదివి ఉన్నత ర్యాంకులు సాధించి ప్రభుత్వ ఉద్యోగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్ తదితర రాష్ట్రాల్లోని లబన యువత విద్య, ఉద్యోగ రంగాల్లో మరింతగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గోతి సాయిమాల్, దేవీసింగ్, రామ్‌చంద్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారం పాండ్ ను పరిశీలించిన ఎంపీడీఓ



**ఎల్లారెడ్డి, ఆగస్టు -18(ప్రజా జ్యోతి )** మండలంలోని భిక్కనూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఓ రైతు నిర్మించుకున్న ఫారం పాండ్‌ను మంగళవారం ఎంపీడీవో తాహెరా బేగం పరిశీలించారు. ప్రభుత్వం చేపట్టిన జలసిరి కార్యక్రమంలో భాగంగా ఫారం పాండ్‌ను నిర్మించుకున్న రైతును ఈ సందర్భంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో తాహెరా బేగం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందిం చేందుకు ఫారం పాండ్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రైతులు తమ పొలాల్లో ఫారం పాండ్లను నిర్మించుకోవడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు, అవసరమైన సమయంలో వ్యవసాయానికి వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఫారం పాండ్ల వల్ల భూగర్భ జలమట్టాలు పెరిగి, సాగునీటి సమస్య కొంతవరకు తీరుతుందని వివరించారు. రైతును ఆదర్శంగా తీసుకుని గ్రామంలోని ఇతర రైతులు కూడా ఫారం పాండ్ల నిర్మాణానికి ముందుకు రావాలని సూచించారు. వీటిలో నీటిని నిల్వ చేసుకోవడమే కాకుండా చేపల పెంపకం చేపట్టి అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుని నీటి సంరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వినోద్,పంచాయతీ కార్యదర్శి స్వప్న ఉన్నారు.

# ఉగ్రవాయిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో వీర తెలంగాణ యోధుడు, బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, సమాజం కోసం చేసిన పోరాటం, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆయన సాగించిన ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం, ప్రజల హక్కుల కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అబ్బగోని మహేష్ గౌడ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులర్పించారు. జయంతి వేడుకల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పలువురు నాయకులు పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారూ

# జుక్కల్ మండల కేంద్రంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**బిచ్కుంద ఆగస్టు 18 (ప్రజాజ్యోతి )** బహుజన గౌడ ముద్దుబిడ్డ, ధీరుడు, ప్రజా పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భంగా జుక్కల్ మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చౌరస్తా వద్ద జుక్కల్ గౌడ సంఘం అధ్యక్షులు వీ. లక్ష్మణ్ గౌడ్ గారి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జుక్కల్ సర్పంచ్ సావిత్రి/ సాయగౌడ్ గారు మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించి, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. ఆనాటి సామాజిక అసమానతలను, అణచివేతను ఎదిరిస్తూ బహుజనులలో ధైర్యం, ఆత్మవిశ్వాసం నింపిన గొప్ప పోరాట యోధుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు.
పాపన్న గౌడ్ గారి జీవితం మనకు ఒక గొప్ప సందేశం. అన్యాయాన్ని ఎదిరించాలి... ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలి... సమాజంలోని బలహీన వర్గాల కోసం నిలబడాలి... సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలి. "బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీక – – సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్" ఆయన చూపిన ధైర్యం, పోరాట స్ఫూర్తి, సమాజ సేవా భావం నేటి తరానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ గౌడ సభ్యులు, మాజీ ఉప సర్పంచ్ జి. భాను గౌడ్, టి. సుదర్శన్ గౌడ్, వీ. మారుతి గౌడ్, వీ. శంకర్ గౌడ్, వీ. రవి గౌడ్, వీ. అశోక్ గౌడ్, జి. మహేష్ గౌడ్, జి. వినోద్ గౌడ్, జి. నవీన్ గౌడ్, ం. కృష్ణ గౌడ్, ఐతీ. కృష్ణ గౌడ్, డా. లక్ష్మణ్ గౌడ్, ఖ. కృష్ణ గౌడ్, జప్త్ర. సతీష్ గౌడ్, వీ. గాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాసంపల్లి తండాలో స్పెషల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ

**ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ పాఠశాల పనితీరుపై పరిశీలన**



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి ఆకస్మికంగా పర్యటించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవల అమలు తీరును క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.
ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి, లబ్ధిదారులకు అందుతున్న ప్రభుత్వ సహాయం, నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయనే అంశాలను పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, మౌలిక వసతులు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలలో పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూడాలని సూచించారు. గ్రామంలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగరాణి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో ఘనంగా గరుడ పంచమి

గరుడ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం తిరుమలలో శ్రీమలయప్పస్వామివారు గరుడ వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. రాత్రి 7 గంటలకు గరుడ వాహనసేవ ప్రారంభమైంది. శ్రీవారి వాహనాల్లో గరుడుడు అగ్రగణ్యుడు. ప్రతి ఏటా శుక్ల పక్షం ఐదో రోజున గరుడ పంచమిని ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా నూతన దంపతులు వైవాహిక జీవితం ఆనందంగా సాగాలని, మహిళలు తమ సంతానం గరుడునిలా బలశాలిగా ఉండాలని పూజలు చేస్తారు.

## తిరుపతి సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో ఏసీబీ సోదాలు..

**రూ.2.48 లక్షల నగదు స్వాధీనం**

**తిరుపతి :** తిరుపతిలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసులు సిబ్బందితో కార్యాలయానికి చేరుకుని సోదాలు చేపట్టారు. దీంతో సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లలో కలకలం రేగింది. కార్యాలయంలో తనిఖీలు నిర్వహించిన ఏసీబీ అధికారులు లెక్కల్లో చూపని రూ.2.48 లక్షల నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదు వివరాలకు సంబంధించి సబ్ రిజిస్ట్రార్ లక్ష్మీదేవిని విచారించారు. నగదుతోపాటు కార్యాలయంలోని రిజిస్ట్రేషన్ రికార్డులను, సంబంధిత దస్తావేజులను, నగదు లావాదేవీలకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. ఏసీబీ తనిఖీలు కొనసాగుతుండడంతో కార్యాలయానికి వచ్చిన డాక్యుమెంట్ రైటర్లు ఆందోళనకు గురయ్యారు. దీంతో వీరిని కూడా విచారిస్తున్నట్టు సమాచారం. డీఎస్పీ శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ అవినీతి ఫిర్యాదులు రావడంతో తనిఖీలు జరిపామన్నారు. అన్ అకౌంటెడ్‌గా ఉన్న రూ2.48లక్షలను స్వాధీనం చేసుకున్నామని, సోమవారం జరిగిన 42 రిజిస్ట్రేషన్లను కూడా పరిశీలిస్తున్నామన్నారు

# బైకు దొంగల ముఠాను మద్నూర్ ఎస్ ఐ ఏ మోహన్ రెడ్డి.




**బిచ్కుంద ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** బైకు దొంగల ముఠాను మద్నూర్ ఎస్ ఐ ఏ మోహన్ రెడ్డి. మరియు బృందం కలిసి పట్టివేత రిమాండ్ కి తరలింపు.... కేసు వివరాలకి వెళ్తే.... దేగ్లూర్ గ్రామానికి చెందిన జాదవ్ అజయ్ ం/శీ రమేష్ మరియు షేక్ అయాన్ లు కలిసి జల్సాలకి అలవాటు పడి, డబ్బుల కోసం దొంగతనాలు చేస్తుండగా మహారాష్ట్ర లోని చాకుర్ పోలీస్ వారు పట్టుకోగా మహారాష్ట్ర లో పట్టుకున్నారు అని పక్కా రాష్ట్రమైన తెలంగాణ లో మద్నూర్ ,డోంగ్లి మండలలో దొంగతనం చేద్దామని ముందస్తు ప్రణాళికలో భాగంగా...తేదీ 28-07-2026 నాడు ఉదయం అందాజ 4:00 గంటలకి మద్నూర్ మండలంలోని డోంగ్లి గ్రామంలో జాదవ్ దీపక్ యొక్క ఇంటి కాంపౌండ్ గేట్ యొక్కతాళాన్ని పగలగొట్టి ఇంటి ఆవరణలో ఉన్న బైక్ హోండా షైన్ దీచీశీ:- ూ 16 జు 7946 నీ వారి దగ్గర గల పాత తాళం తో తీసి దొంగలించుకొని అజయ్ దానిని నడుపుతూ పోతుండగా మార్గమధ్యంలో గల హాండేకలూర్ గ్రామంలోని దేష్పెట్వర్ గంగాధర్ యొక్క ఇంటి ముందు గల మరొక బైక్ ఎఖీ ఎవశ్రీబఇవ దీచీూ:- ూ17జ4311 గల దానిని వారి దగ్గర గల పాత తాళం తో తీసి దొంగలించుకొని అమన్ నడుపుతూ భక్తపూర్ రోడ్ గుండా దేగ్లూర్ కి వెళ్ళిపోయి చెరొక బండి ఇంటికి తీసుకెళ్లారు.తిరిగి తేదీ 17-08-2026 నాడు ఆ రెండు బండ్లను పిట్లం ,బిచ్కుంద ప్రాంతాల్లో అమ్ముదామని వెళ్తుండగా మార్గమధ్యలో మద్నూర్ శివారు లోని పాత భారత్ పెట్రోల్ బంక్ దగ్గర మద్నూర్ ఎస్ ఐ మోహన్ రెడ్డి గారు మరియు వారి బృందం విఠల్, శ్రావణ్, సంతోష్ లు కలిసి పట్టుకొని రిమాండ్ కి తరలించడం జరిగింది.

# స్టిచ్చింగ్ సెంటర్‌కు పరిశీలించిన డిఆర్డిఓ దామోదర్ రెడ్డి



గాంధారి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి ) గాంధారి మండల కేంద్రంలోని స్టిచ్చింగ్ సెంటర్‌ను డీఆర్డీవో దామోదర్‌రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్, గాంధారి సర్పంచ్ మమ్మాయి రేణుక-- సంజీవ్ యాదవ్, ఏపీఎం ప్రసన్నకుమార్, ఏపీవో, సీసీలు, స్టిచ్చింగ్ మాస్టర్ ముస్కాన్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా స్టిచ్చింగ్ సెంటర్‌లో తయారు చేస్తున్న కటింగ్ క్లాత్‌ను డీఆర్డీవో దామోదర్‌రెడ్డి పరిశీలించారు. వస్త్రాల నాణ్యత, పనితీరును పరిశీలించి, మరింత నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసేలా పలు సూచనలు, సలహాలు అందించారు.అనంతరం సీఈఓ నిర్వహించిన జూమ్ సమావేశంలో స్టిచ్చింగ్ ట్రైనర్ ముస్కాన్‌తో మాట్లాడారు. స్టిచ్చింగ్ సెంటర్‌లో జరుగుతున్న పనితీరుపై వివరాలు తెలుసు కున్న సీఈఓ, డీఆర్డీవో పనితీరును ప్రశంసిస్తూ 'వెరీ గుడ్' అంటూ అభినందించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, స్టిచ్చింగ్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి



**ఎల్లారెడ్డి, ఆగస్టు -18(ప్రజా జ్యోతి )** మహిళలు సంఘాలుగా ఏర్పడి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని అడిషనల్ డీఆర్డీఓ విజయ,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు పుష్పరాణి అన్నారు.మంగళవారం ఎల్లారెడ్డి మండల సమాఖ్య 19వ వార్షిక మహాసభ సమావేశం ఎంఎస్ అధ్యక్షురాలు పావని, ఏపీఎం రామ్ నారాయణ ఆధ్వర్యంలో పట్టణంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొంది స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, దీని ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని సూచించారు.
మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటేనే కుటుంబం, సమాజం బాగుపడుతుందని అన్నారు.మహిళలు టాస్ పథకంలో భాగంగా పదో, ఇంటర్ అడ్మిన్ తీసుకోని పరీక్షలు రాయాలన్నారు.అదేవిధంగా ముగ్గురు డైరెక్టర్లను యమున, మౌనిక, మంగవ్వలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తాహేరా బేగం, ఐబీ డీపీఎం శ్రీనివాస్, సీసీలు, వీఓఏలు ఎంఎంఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## క్యాసంపల్లి తండా అంగన్వాడీ కేంద్రంలో

# స్పెషల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ




**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని కామారెడ్డి మండలం స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఆయన కేంద్రం నిర్వహణ తీరును, చిన్నారులకు అందుతున్న సేవలను, అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులను, పిల్లలకు అందించే పోషకాహారానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి అంగన్వాడీ కేంద్రంలోని హాజరు రిజిస్టర్లు, రోజువారీ కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులు, పిల్లల వివరాలు, పోషకాహారానికి సంబంధించిన రికార్డులు తదితరాలను పరిశీలించారు. అలాగే చిన్నారులకు అందిస్తున్న గుడ్ల నిల్వను స్వయంగా పరిశీలించి, వాటి లభ్యత, పంపిణీకి సంబంధించిన వివరాలను అంగన్వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం సక్రమంగా అందేలా చూడాలని సూచించారు.

అంగన్వాడీ కేంద్రం పరిసరాలను కూడా స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. కేంద్రం ఆవరణలో పరిశుభ్రత, చిన్నారులు కూర్చునే ప్రదేశం, పరిసరాల నిర్వహణ, తాగునీటి సౌకర్యం, పిల్లలకు అందుబాటులో ఉన్న ఇతర సదుపాయాలపై ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య, వ్యక్తిగత పరిశుభ్రతపై అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే ప్రతి చిన్నారికి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సేవలు అందించాలని, పిల్లల హాజరును క్రమం తప్పకుండా నమోదు చేయడంతో పాటు వారికి అందించే పోషకాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని, కేంద్రానికి సంబంధించిన అన్ని వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. తనిఖీ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులు, గుడ్ల నిల్వ, కేంద్రం ఆవరణలోని పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించిన అనంతరం కేంద్రం నిర్వహణ బాగుందని స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రం సక్రమంగా నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్, ఆయమ్మను అభినందించారు. ఇదే విధంగా కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ చిన్నారులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు.

అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సేవలు అందుతున్న నేపథ్యంలో అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించడం ద్వారా సేవల నాణ్యతను మెరుగుపరిచే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతో కీలకమని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు.

ఈ ఆకస్మిక తనిఖీలో గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాణి, అంగన్వాడీ టీచర్ సుకన్య, ఆయమ్మ, అంగన్వాడీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. స్పెషల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ సిబ్బంది కేంద్ర నిర్వహణకు సంబంధించిన వివరాలను ఆయనకు వివరించారు. తనిఖీ అనంతరం కేంద్రం నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేయడంతో అంగన్వాడీ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యార్థుల క్రీడా ప్రభంజనం

ప్రాంత స్థాయి ఆటల పోటీల్లో సత్తా చాటిన కామారెడ్డి విద్యార్థులు



**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** సరస్వతీ విద్యాపీఠం--తెలంగాణ ఆధ్వర్యంలో పాలమూరులో ఆగస్టు 16, 17, 18 తేదీలలో నిర్వహించిన ప్రాంత స్థాయి (రాష్ట్రస్థాయి) ఆటల పోటీలలో కామారెడ్డి సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. వివిధ క్రీడా విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శనతో విజేతలుగా నిలిచి పాఠశాల ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేశారు. ఈ పోటీలలో పాఠశాల విద్యార్థులు అండర్--11 విభాగంలో 3 ప్రథమ స్థానాలు, 7 ద్వితీయ స్థానాలు సాధించారు. అలాగే అండర్--14 విభాగంలో 3 ప్రథమ స్థానాలు, 6 ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. ఇక అండర్--17 విభాగంలో 3 ప్రథమ స్థానాలు, 1 ద్వితీయ స్థానం సాధించి తమ క్రీడా ప్రతిభను చాటారు. మూడు వయస్సు విభాగాల్లోనూ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ, నిరంతర సాధన, పట్టుదలతోనే విద్యార్థులు ఈ స్థాయిలో విజయాలు సాధించారని పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ నల్ల నాగభూషణం తెలిపారు.విద్యార్థుల్లో చదువుతో పాటు క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడతాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు మరిన్ని పోటీల్లో పాల్గొని ఉన్నత స్థాయిలో రాణించేలా ప్రోత్సహిస్తామని అన్నారు.

ప్రాంత స్థాయి పోటీల్లో విజయాలు సాధించిన విద్యార్థులను పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ అభినందించింది. విజేతలైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించింది. విద్యార్థుల విజయంతో సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

# ఏడు నెలలకే పాప జననం..

పరిస్థితి విషమం

కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి హైదరాబాద్ నిలోఫర్‌కు అత్యవసర తరలింపు

**కామారెడ్డి టౌన్, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం నేరాల్ తండా గ్రామానికి చెందిన వస్కీ సరితకు రెండో కాన్పులో ఏడు నెలలకే ఆడ శిశువు జన్మించింది. కడుపు నొప్పితో బాధపడుతున్న సరితను కుటుంబ సభ్యులు కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆమెకు సాధారణ కాన్పు నిర్వహించగా, ఏడు నెలలకే పాప జన్మించింది. జన్మించిన శిశువు సుమారు రెండు కిలోల బరువుతో ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే పుట్టిన అనంతరం పాపకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఏర్పడటంతో పాటు, చాలాసేపటి వరకు సాధారణంగా ఏడుపు రాకపోవడంతో వైద్యులు అప్రమత్తమయ్యారు. శిశువు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన వైద్యులు వెంటనే అవసరమైన వైద్య సహాయం అందించారు.

**శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు**

ఏడు నెలలకే జన్మించడంతో శిశువుకు శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యవసర వైద్య సేవలు అందించిన అనంతరం మరింత మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి తరలించాలని నిర్ణయించారు. శిశువుకు ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణ, అవసరమైన అత్యవసర చికిత్స అందించాల్సిన పరిస్థితి ఉందని వైద్యులు కుటుంబ సభ్యులకు వివరించారు.



అత్యవసరంగా హైదరాబాద్‌కు తరలింపు

శిశువు పరిస్థితి దృష్ట్యా ఆలస్యం చేయకుండా హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈఎంటీ కృష్ణస్వామి, పైలట్ విజయ్‌కుమార్ సహకారంతో శిశువును కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి హైదరాబాద్‌కు తరలించారు. శిశువును సురక్షితంగా నిలోఫర్ ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడి వైద్యులకు అప్పగించేలా ఏర్పాట్లు చేశారు.

కుటుంబంలో ఆందోళన

ఏడు నెలలకే పాప జన్మించడం, పుట్టిన వెంటనే శ్వాస సంబంధిత ఇబ్బందులు తలెత్తడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. పాప తండ్రి వస్కీ గోపాల్‌తో పాటు కుటుంబ సభ్యులు శిశువు ఆరోగ్యం మెరుగుపడాలని ఆశిస్తున్నారు. నిలోఫర్ ఆసుపత్రిలో ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించనున్నారు. ప్రస్తుతం శిశువు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**మెరుగైన వైద్యం కోసం తరలింపు**

కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శిశువు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అత్యవసర వైద్య సహాయం అందించిన అనంతరం మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్న హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. నిలోఫర్‌లో శిశువుకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, శ్వాస సంబంధిత సమస్యకు ప్రత్యేక చికిత్స అందించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## గర్గుల్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు



**కామారెడ్డి టౌన్, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్, డీసీసీ సెక్రటరీ రవితేజ గౌడ్, శంకర్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు, సంఘ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కేవలం గౌడ కులానికి మాత్రమే పరిమితమైన నాయకుడు కాదని, అణగారిన బహుజన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన మహావీరుడని కొనియాడారు. సాధారణ గీత కార్మిక కుటుంబంలో జన్మించిన పాపన్న గౌడ్ తనలోని పోరాట స్ఫూర్తితో అన్యాయానికి, అణచివేతకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ప్రారంభించారని తెలిపారు. మొదట 12 మంది స్నేహితులతో తన పోరాటాన్ని ప్రారంభించి, అనంతరం వేలాది మంది సైన్యాన్ని సమీకరించి తన పరాక్రమాన్ని చాటుకున్నారని గుర్తుచేశారు. పాపన్న గౌడ్ అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప యోధుడని, తన సాహసం, ధైర్యం, నాయకత్వ పటిమతో గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని పాలించిన చరిత్ర ఆయనకు ఉందని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం, స్వాభిమానం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రస్తుత యువత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను, ఆయన పోరాట స్ఫూర్తిని తెలుసుకుని ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తూ ఆయన సేవలు, పోరాటాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు, సంఘ సభ్యులు సాయ గౌడ్, శ్రీనివాస్, నారా గౌడ్, సురేష్ గౌడ్, రామ గౌడ్ తదితరులతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## కొండగట్టు వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని

# పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీసి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు...**

**జగిత్యాల :** కొండగట్టు వద్ద కరీంనగర్?జగిత్యాల ప్రధాన రహదారిపై నిన్న సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు పరిశీలించారు. ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన ఎస్పీ గారు, ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, రహదారి పరిస్థితి, వాహనాల కదలిక, వాహన వేగం తదితర అంశాలపై సంబంధిత పోలీసు అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను అన్ని కోణాల్లో విచారించి, సమగ్ర దర్యాప్తు చేపట్టాలని, దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన ప్రతి అంశాన్ని పరిశీలించి, వాస్తవాలను వెలికితీసే విధంగా దర్యాప్తు చేపట్టాలని అధికారులకు సూచించారు. వాహనదారులు అధిక వేగంతో వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా



పాటించాలని సూచించారు. ముందున్న వాహనాలను ఓవర్ టేక్ చేసే సమయంలో జాగ్రత్తగా నడుపుతూ, ముందున్న వాహనాలకు తగిన దూరం పాటించాలని, ప్రధాన రహదారులపై మరింత అప్రమత్తంగా ప్రయాణించాలని తెలిపారు.

## అత్తాపూర్ జాయ్ హాస్పిటల్ వద్ద ఉద్రిక్తత

**వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి చెందిందని బంధువులఆందోళన**

**హైదరాబాద్ :** అత్తాపూర్ పిస్ పరిధిలోని జాయ్ హాస్పిటల్ వద్ద మంగళవారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జ్వరం అని హాస్పిటల్లో చేరిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందడంతో, వైద్యుల నిర్లక్ష్యమేకారణమంటూ మృతురాలి  ధువులుఆసుపత్రి ముందు భారీగా చేరుకునిఆందోళనకు దిగారు. స్థానికంగా ఉండే శ్రీలత (28) అనే మహిళకు నిన్న జ్వరం రాగా కుటుంబ సభ్యులు ఆమెను అత్తాపూర్, సమీపలో నిజాయ్, హాస్పిటల్లో చేర్పించారు.  నిన్నటి నుంచిచికిత్స అందిస్తున్నామని చెప్పిన ఆసుపత్రి యాజమాన్యం, రాత్రి సమయానికి పరిస్థితి విషమంగా ఉందంటూ ఐసీయూ (ఎఅజ)కి తరలించారు.  ఆ తర్వాత శ్రీలత మృతి చెందినట్లు ప్రకటించడంతో బంధువులు షాక్కు గురయ్యారు. వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపంచారు.

## బిజినెస్

### కోరం లేక టాటా సన్స్ ఏజీఎం వాయిదా.. వందేళ్లలో తొలిసారి




ప్రముఖ వ్యాపార సంస్థ టాటా సన్స్ ఏజీఎం (యాన్యువల్ జనరల్ మీటింగ్) వాయిదా పడింది. తగినంత కోరం లేకపోవడంతో ఏజీఎం వాయిదా పడింది. ఆగష్టు 18, మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు బాంబే హౌజ్‌లో ఏజీఎం జరగాల్సి ఉంది. టాటా సన్స్ సంస్థ 1917లో ఏర్పాటుకాగా, వందేళ్లలో ఇలా ఏజీఎం వాయిదా పడటం ఇదే మొదటిసారి. ఏజీఎంకు ప్రస్తుత టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ ప్రత్యక్షంగా హాజరయ్యారు. ఆయన త్వరలోనే ఈ బాధ్యతల నుంచి తప్పుకోనున్న సంగతి తెలిసిందే. ఆయనతోపాటు సౌరభ్ అగర్వాల్, అనితా మారంగోలి నేరుగా హాజరుకాగా.. మరికొందరు వర్చువల్‌గా హాజరయ్యారు. ఇక, కోరం లేకపోవడానికి ప్రధాన కారణం టాటా సన్స్‌లో సభ్యత్వం ఉన్న సర్ రతన్ టాటా ట్రస్ట్ (ఎస్ఆర్‌టీటీ)తోపాటు, సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ తరఫున సభ్యులు లేకపోవడమే. ఈ రెండు ట్రస్టుల నుంచి సభ్యుల్ని ప్రతిపాదించాల్సి ఉంది. కానీ, ఇటీవల ఈ ట్రస్టులను పర్యవేక్షించే ప్రభుత్వ అథారిటీ అయిన 'ద మహారాష్ట్ర చారిటీ కమిషనర్' విధించిన రెగ్యులేటరీ నిబంధనల వల్ల సభ్యుల్ని నామినేట్ చేయలేదు. సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ కూడా ఈ విషయాన్ని ముందే తెలిపింది. రెండు ట్రస్టుల తరఫున ఉమ్మడి సభ్యుడు బోర్డులో లేకపోవడంతో కోరమ్ సరిపోలేదు. దీంతో ఏజీఎం వాయిదాపడింది. అయితే, ఈ విషయం టాటా సన్స్ సభ్యులుగా ముందుగానే అవగాహన ఉందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. టాటా సన్స్ సంస్థ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్రకారం కంపెనీ కార్పొరేట్ వ్యవహారాలపై నిర్ణయం తీసుకోవాలంటే ఏజీఎంలో తగిన కోరమ్ ఉండాల్సిందే. ఇండియాస్ కంపెనీ యాక్ట్ ప్రకారం ప్రతి సంస్థ తప్పనిసరిగా ఏడాదికోసారి ఏజీఎం నిర్వహించాల్సిందే. అది కూడా ఒక ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు నిర్ణీత కాల వ్యవధిలో ఏజీఎం నిర్వహించాలి. సాధారణ పరిస్తితుల్లో ఇలాంటి వాటిని రద్దు చేయరు. అత్యవర పరిస్థితుల్లో మత్రమే నిబంధలకు అనుగుణంగా ఏజీఎం రద్దు చేయాలి. ఈ రోజు జరగాల్సింది కంపెనీ 108వ ఏజీఎం. మళ్లీ ఏజీఎం ఎప్పుడు నిర్వహించాలి అనే అంశంపై బోర్డు సభ్యులతో చైర్మన్ సంప్రదించిన తర్వాత నిర్ణయిస్తారు. టాటా సన్స్ సంస్థలో సర్ రతన్ టాటా ట్రస్ట్ (ఎస్ఆర్‌టీటీ)తోపాటు, సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ వాటాలు కలిపి 51.5 శాతం ఉన్నాయి. అంటే, సంస్థలో ఈ రెండు ట్రస్టులే అత్యధిక వాటా కలిగి ఉన్నాయి. ఈ రెండు ట్రస్టులు కలిసి ఉమ్మడిగా సభ్యుడిని నామినేట్ చేసిన తర్వాత కోరమ్ జరిగే అవకాశం ఉంది.

## భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్..

# సెన్సెక్స్ 492 పాయింట్లు పతనం



భారత స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీగా పతనమయ్యాయి. బీఎస్ఈ సెన్సెక్స్ ఏకంగా 492 పాయింట్లు పతనం కాగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 132 పాయింట్లు నష్టపోయింది. ఉదయం బీఎస్ఈ సెన్సెక్స్ 77,418.97 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. రోజులో 77,575.21 పాయింట్ల గరిష్ట స్థాయికి, 77,234.36 పాయింట్ల కనిష్ట స్థాయికి చేరింది. చివరకు 492.70 పాయింట్ల (0.63 %) నష్టంతో 77,235.46 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 కూడా 132.75 పాయింట్లు (0.55%) నష్టపోయి 24,154.90 వద్ద ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్ వరుసగా గత ఐదు సెషన్లు నష్టపోగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ వరుసగా ఆరు సెషన్ల నుంచి నష్టాలు పొందుతోంది. బీఎస్ఈ సెన్సెక్స్‌లో యాక్సిస్ బ్యాంక్ అత్యధికంగా 0.89% లాభపడింది. పవర్ గ్రిడ్ 0.66%, ఎంఅండ్ఎం అడ్వాన్సుడ్ 0.47%, బజాజ్ ఫైనాన్స్ 0.27%, లార్సెన్ అండ్ టర్బో 0.15%, రిలయన్స్ ఇండస్ట్రీస్ 0.88% లాభపడ్డాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్టీపీసీ షేర్లు కూడా లాభాల్లోనే ముగిశాయి. మరోవైపు ఏసియన్ పెయింట్స్ అత్యధికంగా 2.40% నష్టపోగా, హెచ్‌సీఎల్ టెక్ సంస్థ 1.93%, భారతీ ఎయిర్‌టెల్ 1.75%, ఇన్ఫోసిస్ 2.02%, టీసీఎస్ 1.47%, హిందుస్తాన్ యునీలివర్ 1.41% నష్టపోయాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 91 డాలర్లుగా ఉంది. అలాగే, డబ్ల్యూటీఐ క్రూడాయిల్ బ్యారెల్ ధర 84.99 డాలర్లుగా ఉంది. బ్రెంట్ క్రూడాయిల్ ధర 9 % పెరిగింది. రూపాయి విలువ స్వల్పంగా తగ్గి ఫ్లాట్‌గా ముగిసింది. డాలర్‌తో 7 పైసలు తగ్గిన రూపాయి 95.68 వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ ధర 4,394.72 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఐటీ, రియాల్టీ, బ్యాంక్ షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురికావడం, పశ్చిమాసియా యుద్ధం కారణంగా నెలకొన్ని అంతర్జాతీయ పరిణామాలు, చమురు ధరల పెరుగదల వంటివి మార్కెట్ పతనానికి కారణాలుగా విశ్లేషకులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లు మిశ్రమంగా ముగిశాయి. జపాన్ నిక్కీ 2.5 శాతం నష్టాలు పొందగా, దక్షిణ కొరియా కోస్పి లాభాల్లో ముగిసింది. యురోపియన్ మార్కెట్లు నష్టాల్లోనే కొనసాగుతున్నాయి.

# మెటాపై చైల్డ్ సోషల్ మీడియా అడిక్షన్ కేసు!



కాలిఫోర్నియా, కొలరాడో, కెంటుకీ, న్యూజెర్సీ రాష్ట్రాలు మెటా సంస్థపై ఓక్‌లాండ్‌లోని ఫెడరల్ కోర్టులో దాఖలు చేసిన కేసులో విచారణ ప్రారంభమైంది. ఈ విచారణలో రాష్ట్రాల తరఫు న్యాయవాదులు దాదాపు 200 బిలియన్ డాలర్ల పరిహారం కోరుతున్నట్లు తెలిపారు. అయితే.. మెటా దాఖలు చేసిన కోర్టు పత్రంలో రాష్ట్రాలు 1.4 ట్రిలియన్ డాలర్ల వరకు జరిమానా కోరుతున్నాయని, దీన్ని అసాధారణమైనదిగా అభివర్ణించింది. 2023లో బహుళ రాష్ట్రాల విచారణ అనంతరం నలుగురు అటార్నీ జనరల్స్ ఈ కేసును దాఖలు చేశారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో యువ వినియోగదారులను ఎక్కువసేపు కట్టిపడేసేందుకు ఇన్ఫినిట్ స్క్రోల్, ఆటోప్లే, లైక్స్ వంటి మానసికంగా ప్రభావితం చేసే ఫీచర్లను మెటా రూపొందించిందని ఆరోపణలు ఉన్నాయి. ఈ యాప్‌లు యువతలో ఆందోళన, డిప్రెషన్, ఆత్మహత్య ఆలోచనలు పెంచుతున్నాయని తెలిసినప్పటికీ, వాటిని సురక్షితమైనవిగా చిత్రీకరించి మెటా వినియోగదారులను తప్పుదోవ పట్టించిందని రాష్ట్రాలు వాదిస్తున్నాయి. అదనంగా.. 13 ఏళ్లలోపు వినియోగదారుల డేటాను అనుమతి లేకుండా సేకరించి చిన్నారుల ఆన్‌లైన్ గోప్యతా చట్టాన్ని ఉల్లంఘించిందని కూడా ఆరోపిస్తున్నారు. మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్, ఇన్‌స్టాగ్రామ్ చీఫ్ ఆడమ్ మొసేరీ ఈ విచారణలో సాక్ష్యం చెప్పనున్నారు. ఇప్పటికే లాస్ ఏంజిల్స్, న్యూమెక్సికోలలో జరిగిన ఇలాంటి కేసుల్లో జ్యూరీలు మెటాకు వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చాయి, వాటిపై మెటా అప్పీలు చేయనుంది. సోషల్ మీడియా అడిక్షన్ అనేది అధికారికంగా గుర్తించిన మానసిక వ్యాధి కాదని మెటా వాదిస్తోంది. ఈ కేసును పరిశ్రమ నిపుణులు సోషల్ మీడియా రంగానికి 'బిగ్ టొబాకో' తరహా కీలక ఘట్టంగా అభివర్ణిస్తున్నారు. ఈ విచారణ సుమారు ఆరు వారాల పాటు కొనసాగనుంది.

## ధనంజయ, దినుష పోరాటం..

# పట్టు బిగిస్తున్న టీమిండియా




శ్రీలంకతో గాలె టెస్టులో టీమిండియా పట్టు బిగించింది. భారత బౌలర్ల విజృంభణతో లంక బ్యాటర్లు ఆరంభంలోనే పెవిలియన్‌కు వరుస కట్టారు. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో శ్రీలంక కేవలం 47 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోవడం బ్యాటర్ల వైఫల్యానికి నిదర్శనం.

**తొలి ఇన్నింగ్స్ ఇలా**

ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2025-27 సీజన్‌లో భాగంగా టీమిండియా రెండు మ్యాచ్‌లు ఆడేందుకు శ్రీలంకకు వెళ్లింది. ఈ క్రమంలో ఇరుజట్ల మధ్య గాలె స్టేడియంలో శనివారం తొలి టెస్టు మొదలైంది. టాస్ గెలిచిన టీమిండియా తొలుత బ్యాటింగ్‌కు దిగి.. తొలి ఇన్నింగ్స్‌లో 462 పరుగులకు ఆలౌట్ అయింది. టాపార్డర్‌లో ఓపెనర్ కేఎల్ రాహుల్ అర్ధ శతకం (82) సాధించగా.. వన్‌డౌన్ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ భారీ సెంచరీతో కదం తొక్కాడు. మొత్తంగా 230 బంతులు ఎదుర్కొని 167 పరుగులు సాధించాడు. వీరితో పాటు ఆరో నంబర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ హాఫ్ సెంచరీ (51)తో రాణించాడు.

**లంకను కట్టడి చేసిన భారత బౌలర్లు**

లంక బౌలర్లలో స్పిన్నర్లలో ప్రభాత్ జయసూర్య నాలుగు వికెట్లతో విజృంభించగా.. కేశారా నువాంత మూడు వికెట్లు పడగొట్టాడు. పేసర్ అసిత ఫెర్నాండో రెండు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అనంతరం శ్రీలంక బ్యాటింగ్‌కు దిగి 284 పరుగులకు ఆలౌట్ అయింది. భారత స్పిన్నర్లలో మానవ్ సుతార్ నాలుగు వికెట్లతో చెలరేగగా.. రవీంద్ర జడేజా మూడు, కుల్దీప్ యాదవ్ ఒక వికెట్ దక్కించుకున్నారు. పేసర్లు మహ్మద్ సిరాజ్, ప్రసిద్ కృష్ణ చెరో వికెట్ కూల్చారు. దీనిని బట్టి ఓవరాల్‌గా ఇరుజట్ల తొలి ఇన్నింగ్స్‌లో స్పిన్నర్ల హవా కొనసాగిందని చెప్పవచ్చు. అయితే, రెండో ఇన్నింగ్స్‌కు వచ్చే సరికి కథ మారిపోయింది. ఈసారి పిచ్ కాస్త పేస్ బౌలర్లకు అనుకూలించగా.. లంక పేసర్లు అసిత ఫెర్నాండో, లాహిరు కుమార టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్‌ను కుదేలు చేశారు. అసిత నాలుగు వికెట్లు తీయగా.. కుమార రెండు వికెట్లు దక్కించుకున్నాడు. ప్రభాత్ జయసూర్యకు మూడు వికెట్లు దక్కగా.. కేశారా ఒక వికెట్ తీశాడు.

**ఈసారి 193 పరుగులకే ఆలౌట్**

లంక బౌలర్ల విజృంభణ కారణంగా రెండో ఇన్నింగ్స్‌లో 193 పరుగులకే కుప్పకూలింది. అయితే, తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 178 పరుగులు కలుపుకొని.. శ్రీలంకకు 372 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 47 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. పేసర్ సిరాజ్ నిశాన్ మధుష్క (6)ను అవుట్ చేయగా భారత్ వికెట్ల ఖాతా తెరిచింది. స్పిన్నర్ మానవ్ సుతార్ పసిందు సూరియబండారా (0), లాహిరు ఉదార (16)లను పెవిలియన్‌కు పంపగా.. మరో పేసర్ ప్రసిద్ కృష్ణ కమిందు మెండిస్ (2)ను అవుట్ చేశాడు.




**పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన వేళ**

ఇలా లంక పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన వేళ కెప్టెన్ ధనంజయ డి సిల్వాతో కలిసి సొనాల్ దినుష ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నాడు. మంగళవారం నాటి నాలుగో రోజు ఆట ముగిసే సరికి ధనంజయ 31, దినుష 25 పరుగులతో క్రీజులో నిలిచారు. ఫలితంగా లంక ఆట పూర్తయ్యేసరికి 34 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 84 పరుగులు చేయగలిగింది. ఇక బుధవారం ఆటకు చివరి రోజు కాగా.. లంక విజయానికి 288 పరుగుల దూరంలో ఉండగా.. చేతిలో ఆరు వికెట్లు ఉన్నాయి. కాగా బుధవారం వీలైనంత త్వరగా భారత బౌలర్లు ధనంజయ, దినుష జోడీని విడదీయాల్సి ఉంటుంది. దినుష తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ (100) చేసిన సంగతి తెలిసిందే.

## స్పోర్ట్స్


### ఆట అదిరినా.. 'విలియమ్స్ సిస్టర్స్'కు విజయం దక్కలే..!




ఒకప్పుడు మహిళల టెన్నిస్‌ను ఏలిన 'విలియమ్స్ సిస్టర్స్' మునపటి జోరు చూపలేకపోయారు. కోర్టులోకి దిగారంటే తిరుగులేని ఆధిపత్యంతో రికార్డులు బద్ధలుకొట్టే సెరీనా విలియమ్స్, వీనస్ విలియమ్స్‌లు నాలుగేళ్ల తర్వాత డబుల్స్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లోనే ఓటమి చవిచూశారు. వైల్డ్ కార్డ్ ఎంట్రీతో సిన్సినాటి ఓపెన్‌లో బరిలోకి దిగిన ఈ అమెరికా నల్లకలువలు ప్రేక్షకులను అలరించారు. కానీ, మ్యాచ్ మాత్రం గెలవలేకపోయారు. గ్రాండ్‌స్లామ్, ఏటీపీ టూర్.. టోర్నీ ఏదైనా టైటిల్ మాదే అన్నట్టు చెలరేగి ఆడే విలియన్స్ సిస్టర్స్ మరోసారి జంటగా అభిమానులను అలరించారు. నాలుగేళ్ల విరామం తర్వాత వీరిద్దరూ మహిళల డబుల్స్‌లో తొలిసారి ఆడారు. సిన్సినాటి ఓపెన్‌లో వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చిన వీరు అనూహ్యంగా మర్టా కొస్త్యుక్ -- పీటన్ స్టీర్న్ చేతిలో ఓటమి పాలయ్యారు . కోర్టులో తమదైన షాట్లతో ఆకట్టుకున్న ఈ వెటరన్ సిస్టర్స్ తొలి సెట్ కోల్పోయినా రెండో సెట్‌లో పుంజుకున్నారు. కానీ, నిర్ణయాత్మక మూడో సెట్‌లో మాత్రం తేలిపోయారు. మొత్తంగా మూడు సెట్ల పోరులో 2-6, 6-1, 8-10తో మ్యాచ్ చేజార్చుకుని టోర్నీ నుంచి నిష్క్రమించారీ లెజెండ్స్. ఇదివరకూ 2022 యూఎస్ ఓపెన్‌లో చివరిసారిగా కలిసి ఆడారీ వెటరన్ సిస్టర్స్. గతంలో డబుల్స్ జోడీగా వీరు 14 టైటిళ్లు సాధించిన విషయం తెలిసిందే.

## సీఎం విజయ్ తనయుడి 'సిగ్మా' రిలీజ్ డేట్ ఫిక్స్..
## గాంధీ జయంతిన రాబోతున్న సందీప్ కిషన్!


కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు సీఎం విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ యాక్షన్ హీస్ట్ డ్రామా 'సిగ్మా'. టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా అధికారిక విడుదల తేదీని ప్రకటించారు. గాంధీ జయంతి కానుకగా 2026 అక్టోబర్ 2వ తేదీన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన సరికొత్త పోస్టర్‌లో సందీప్ కిషన్ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ఇంటెన్స్ లుక్‌లో కనికట్టు చేస్తున్నారు. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన టాలెంటెడ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తుండగా, నూతన దర్శకుడి ప్రతిభకు తగ్గట్టుగా భారీ తారాగణం ఈ సినిమాలో భాగమైంది. ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు రాజు సుందరం, వర్సటైల్ యాక్టర్ సంపత్ రాజ్, శివ్ పండిట్, అన్బు దాసన్, యోగ్ జాపీ, షీలా రాజ్‌కుమార్ మరియు కిరణ్ కొండ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. థమన్ ఈ సినిమాకు అదిరిపోయే సంగీతం అందిస్తుండగా, కృష్ణన్ వసంత్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు మరియు ప్రవీణ్ కేఎల్ ఎడిటింగ్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా విడుదల తేదీ ఖరారు కావడంతో, రాబోయే రోజుల్లో టీజర్, పాటలతో పాటు ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.




## రజినీకాంత్ 'జైలర్ 2' నుంచి అదిరిపోయే అప్‌డేట్..
### ఫస్ట్ సింగిల్ వచ్చేది అప్పుడే!

సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా, నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సీక్వెల్ చిత్రం 'జైలర్ 2' నుంచి మేకర్స్ తాజాగా ఒక అదిరిపోయే అప్‌డేట్‌ను విడుదల చేశారు. ది ఫీస్ట్ ఈజ్ రెడీ అంటూ చిత్ర బృందం ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ఈ ఫస్ట్ సింగిల్ ఆగస్టు 21వ తేదీన విడుదల కానున్నట్లు చిత్రబృందం తెలిపింది. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంపై అభిమానుల్లో విపరీతమైన క్రేజ్ ఉంది. మొదటి భాగం మ్యూజిక్‌తో ఏ విధంగా థియేటర్లను షేక్ చేసిందో, ఇప్పుడు ఈ సీక్వెల్ సాంగ్ తో కూడా అదే రేంజ్ మ్యాజిక్ రిపీట్ చేయడానికి అనిరుధ్ సిద్ధమవుతున్నారు. మరోవైపు ఈ సినిమాను అక్టోబర్ 15వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ చిత్రంలో రజినీకాంత్‌తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తుండగా, విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రఫీ, నిర్మల్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.




## ఎన్టీఆర్-త్రివిక్రమ్ సినిమాపై హాట్ టాపిక్..
## ట్రెండింగ్‌లో ఆ రెండు టైటిల్స్!

టాలీవుడ్ మోస్ట్ అంటెసిపేటెడ్ కాంబినేషన్లలో ఒకటైన యంగ్ టైగర్ ఎన్టీఆర్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రాబోయే సినిమాకు సంబంధించి ఇండస్ట్రీలో ఒక ఆసక్తికర వార్త తెగ చక్కర్లు కొడుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రముఖ నిర్మాణ సంస్థ 'ఎన్టీఆర్ ఆర్ట్స్' తాజాగా రెండు సూపర్ టైటిల్స్‌ను అధికారికంగా రిజిస్టర్ చేయించినట్లు తెలుస్తోంది. తారక్ త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా, తాజాగా బయటకు వచ్చిన ఈ టైటిల్స్ మరింత హైప్‌ను సృష్టిస్తున్నాయి. ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ 'దేవసేనాపతి' మరియు 'గాడ్ ఆఫ్ వార్' అనే రెండు టైటిల్స్‌ను ట్రేడ్ వర్గాల్లో రిజిస్టర్ చేయించినట్లు సమాచారం. ఈ రెండు టైటిల్స్ వింటుంటేనే ఇదొక పౌరాణిక టచ్ ఉన్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందనే ఊహాగానాలు ఫ్యాన్స్ మధ్య జోరుగా సాగుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించి త్వరలోనే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఎన్టీఆర్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనున్న ఈ ప్రాజెక్ట్‌కు ఏ టైటిల్ ఫిక్స్ చేస్తారనేది ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తోంది.

## రవితేజ 'ఇరుముడి' సెన్సార్ పూర్తి..
## రన్‌టైం ఎంతంటే!

టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా సంచలన చిత్రం 'ఇరుముడి' థియేట్రికల్ విడుదలకు సర్వం సిద్ధం చేసుకుంది. దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా 'యు/ఎ' సర్టిఫికేట్‌ను సొంతం చేసుకుంది. అలాగే సినిమా రన్‌టైమ్‌ను రెండు గంటల ఇరవై ఐదు నిమిషాల నిడివి తో లాక్ చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రంలో రవితేజ పూర్తి భిన్నమైన, సరికొత్త పాత్రలో కనిపించను న్నారు. మధ్యతరగతి కుటుంబసభ్యుడిగా, కూతురు పాత్రలో నటించిన బేబీ నక్షత్రాతో ఆయన సాగే అనుబంధం ఈ సినిమాకు ప్రధాన భావోద్వేగ బలంగా నిలవనుంది. ముఖ్యంగా ఆల్కహాల్ వ్యసనంతో పోరాడే ఒక మధ్యతరగతి వ్యక్తి జీవితం, భవిష్యత్తులో అయ్యప్ప దీక్షను స్వీకరించి మాల ధరించిన తర్వాత ఎలాంటి ఆధ్యాత్మిక పరివర్తన చెందుతుందనే కోణంలో ఈ కథ సాగనుంది. గ్రామీణ వాతావరణం, సహజసిద్ధమైన లొకేషన్లు మరియు ఏజెన్సీ ప్రాంతాల నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని, ఇది ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని పంచుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సాయి కుమార్, అజయ్ ఘోష్, స్వసిక తదితరులు కీలక పాత్రలలో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఆగస్టు 22వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది




## తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కిన 'పల్లెబురుసు'పై
## బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ప్రశంసలు!



తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన 'పల్లెబురుసు' చిత్రం విడుదలై ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకుంటున్న సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో ఇటీవల కాలంలో వస్తున్న భారీ యాక్షన్ సినిమాలకు పూర్తి భిన్నంగా, అత్యంత సహజమైన కుటుంబ కథాంశంతో రూపొందిన ఈ సినిమాపై ఇప్పటికే పలువురు ప్రశంసలు కురిపించారు. అయితే తాజాగా ఈ సినిమా చూసిన ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ప్రశంసల వర్షం కురిపించారు. లెటర్‌బాక్స్ వేదికగా ఈ చిత్రానికి ఏడుకి ఐదు స్టార్ల రేటింగ్ ఇస్తూ ఆయన ఒక అద్భుతమైన రివ్యూను పంచుకున్నారు. ప్రస్తుత చిత్ర పరిశ్రమలో రొటీన్ యాక్షన్ సినిమాల జోరు ఎక్కువగా ఉందని, వాటి మధ్య ఈ 'పల్లెబురుసు' ఒక సరికొత్త రిఫ్రెషింగ్ మార్పులా కనిపిస్తోందని అనురాగ్ కశ్యప్ కొనియాడారు. సినిమా చాలా సింపుల్‌గా, ఆకట్టుకునేలా సాగుతూ ప్రేక్షకులను నిత్యం నవ్విస్తుందని ఆయన తెలిపారు. 'కేరాఫ్ కంచరపాలెం', 'రావు బహదూర్' చిత్రాల దర్శకుడు వెంకటేష్ మహా ఎంట్రీని గుర్తుచేస్తూ, నూతన దర్శకుడు ఉదయ్ చౌహాన్ భవిష్యత్తులో మరిన్ని గొప్ప సినిమాలు తీయగలడంటూ ఆయనను ప్రత్యేకంగా ప్రశంసించారు. కేవలం లెటర్‌బాక్స్‌లోనే కాకుండా ఇన్‌స్టాగ్రామ్‌లోనూ ఈ సినిమాపై తన అభిప్రాయాలను పంచుకుంటూ, ఇదొక అరుదైన డ్రామెడీ (డ్రామా ం కామెడీ) చిత్రమని అభివర్ణించారు. సాధారణ కుటుంబంలో తండ్రీకొడుకుల మధ్య జరిగే ఒక చిన్న వివాదం చుట్టూ ఈ కథ నడుస్తుంది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో కొడుకు తనకు టూత్ బ్రష్ కొనివ్వలేదంటూ ఒక వృద్ధ తండ్రి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించడం కథాంశం. ఈ చిన్న ఫిర్యాదు కాస్తా క్రమంగా పెద్ద లీగల్ మరియు భావోద్వేగ యుద్ధంగా మారి, వారి మధ్య సంవత్సరాలుగా దాగి ఉన్న ఏకాంతం, మనస్పర్థలను ఎలా బయటపెట్టిందనేదే ఈ చిత్ర కథాసారాంశం. ఈ చిత్రంలో సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ తండ్రీకొడుకులుగా ప్రధాన పాత్రల్లో నటించి అద్భుతమైన అభినయాన్ని ప్రదర్శించారు. ఉదయ్ చౌహాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి అన్నపూర్ణ స్టూడియోస్ మరియు ఎపిక్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మాణం వహించగా, నాగార్జున ఈ ప్రాజెక్ట్‌ను సమర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 14న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. శ్మశానవాటికలో ఏడుస్తున్న ఒక వృద్ధుడిని చూసి తనకు వచ్చిన ఆలోచన నుంచే ఈ కథను రూపొందించినట్లు దర్శకుడు ఉదయ్ చౌహాన్ గతంలో వెల్లడించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967